నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,31 డిసెంబర్ 2024

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

**– డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు.

ఈ సందర్భంగా సుమారు 8 మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా 28 సమస్యలపై అర్జీలు అందాయి. వాటిపై కమిషనర్ భావన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, కార్పొరేషన్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాడిగా వేడిగా పెరవలి మండల సర్వ సర్వసభ్య సమావేశం

**– మంత్రి దుర్గేష్ చక్కని వ్యక్తిత్వం గలవారు ఆయనతో కలిసి పని చేస్తా**
**– అధికారులు ప్రభుత్వ పథకాల వివరాలను సభ్యులకు అందించాలి**
**– ప్రోటోకాల్ విషయంలో ఎంపీడీవో బాధ్యత తీసుకోవాలి**
**– సర్పంచ్‌లు ఎంపీటీసీలు తమ గ్రామంలో సమస్యలతో సర్వసభ్య సమావేశానికి రావాలి**
**– ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలుగకుండా పోలీసువారు చర్యలు తీసుకోవాలి**
**– ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్**

**పెరవలి,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం సర్వసభ్య సమావేశం డిసెంబర్ 31వ తేదీ సోమవారం పెరవలి మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. పెరవలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు తమ తమ గ్రామాల్లోని సమస్యలను ఏకరూపెట్టడంతో పాటు సంబంధిత అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ పథకాల గురించి సమగ్ర వివరాలతో కూడిన పత్రాలను సభ్యులందరికీ ఇవ్వడం ద్వారా వాటిపై అవగాహన కల్పించవచ్చునని గత సమావేశాల్లోనే కోరానని ఈ సమావేశాలకు వాటిని ఆచరించలేదని ఇకముందు అయినా అధికారులు తాము చేసే కార్యక్రమాలు వివరాలు సభ్యులకు తెలియజేయాలని ఆయన కోరారు. ప్రోటోకాల్ విషయంపై సభ్యులు లేవనెత్తిన అంశంలో మాట్లాడుతూ ప్రోటకాలు విషయంలో ఎంపీడీవో బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ డంపింగ్ యార్డ్ సమస్య ఉందని తాను శాసనమండలిలో ఇటీవలే ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చానని దానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారని వారందరి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని అన్నారు. డంపింగ్ యార్డులు కోసం ల్యాండ్ ఎక్వైర్ చేయాలని రెండు లేక మూడు గ్రామాలకు కలిపి డంపింగ్ యార్డ్ నిర్మించుకోవాలని ఈ విషయంలో ప్రభుత్వం కూడా సహాయం చేస్తుందని వారు ప్రజాప్రతినిధులకు సూచించారు డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫండ్ ను సర్పంచులు, ఎంపీటీసీలు ఉపయోగించుకునే తమ గ్రామాలలోని స్కూల్లో అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయని ప్రభుత్వ పథకాలు భవనాలు మారకూడదని ప్రజాప్రతినిధులు తమ గ్రామాలలో సగం ఆగిపోయిన ప్రభుత్వ భవనాలు వివరాలను సభ దృష్టికి తీసుకురావాలని కోరారు. పెరవలి మండలం గంజాయి రహిత మండలం గా ఉండాలని గంజాయి సరఫరాదార్లు వినియోగదారులపై పోలీసు వారి కర్టెన్ చర్యలు తీసుకోవాలని కోరారు. నిడదవోలు శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చక్కని వ్యక్తిత్వం గల వ్యక్తిని ఆయనతో కలిసి పని చేస్తానని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమస్యలను ఆకలిపు చేసుకుని తదనగుణంగా పని చేసుకోవాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వట్లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్ కోడ్ అయిపోయిందని లబ్ధిదారులను ఇబ్బంది పెట్టకుండా పథకాలను అందించాలని విగ్రహాలకు బోర్డులకు ఉన్న ముసుగులు తొలగించాలనిఅధికారులను ఆదేశించారు. ముక్కామల సర్పంచ్ కేతాత్రిమూర్తులు ముక్కామల గ్రామంలో ఎమ్మెల్సైన్ విధులకు హాజరకానీ సంగతి సభ దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు వారిని కోరారు. కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణచందు తమ గ్రామం లోని స్కూళ్లకు వసతులు కల్పించాలని సభదృష్టికి తీసుకువచ్చారు. మల్లేశ్వరం ఎంపిటిసి కోటిపల్లి దేవికా రాణి తమ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మంజూరు చేయాలని మల్లేశ్వరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సబ్‌స్టేషన్‌ను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సోలార్ విద్యుత్‌కు సంబంధించి రాష్ట్రస్థాయిలో సిల్వర్ అవార్డు పొందిన రవళి స్పిన్నర్స్ అధినేత శాసనమండలీ సభ్యులు వంక రవీంద్రనాథ్ ను పెరవలి మండల ప్రజాప్రతినిధులు అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ వెంకటరమణ, ఎమ్మార్వో డి అచ్యుతకుమారి, జడ్పిటిసి కొమ్మిశెట్టి రామాంజన కిచ్చుతో సహా మండలానికి చెందిన ప్రజాప్రతినిర్లు అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది

**– ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు పట్టణంలో నలుగురు లబ్ధిదారులు మద్దిపట్ల వెంకన్నబాబు రూ. 67,774/-, ర్యాలీ హనుమంతరావు రూ.29,300/-, దుద్దుపూడి నాగమణి రూ. 97,620/-, గోరింట అన్నపూర్ణ రూ. 26,956/- లు మొత్తం రూ. 3,32,650/- ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్ద వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సను పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఈ వారంలో కొవ్వూరు నియోజకవర్గం నుండి సుమారు 30 మంది లబ్ధిదారులకు 29 లక్షల 85 వేల 642 రూపాయలు మంజూరు కాబడినవని. లబ్ధిదారులకు నేరుగా చెక్కులను ఇంటి వద్దకే వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమనే రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని,సూర్యదేవర రంజిత్ కుమార్, ఎస్సీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు,క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, యజ్జల రామకృష్ణ, జనసేన నాయకులు టీవీ.రామారావు, భారతీయ జనతా పార్టీ నాయకులు బోడపాటి ముత్యాలరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం వద్ద జీడిపిక్కలు కార్మికుల బైఠాయింపు..

**– పోలీసులు కార్మికుల మధ్య వాగ్వివాదం..**

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీని యాజమాన్యం 45 రోజుల క్రితం అర్ధాంతరంగా మూసివేసి కార్మికులను రోడ్డున పడేసిన నేపథ్యంలో కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో అనేక విధాల ఆందోళన నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని గేటు ముందు బైఠాయించి తాసిల్దార్ ఆర్ వి వెంకటేశ్వరరావుతో సహా సిబ్బందిని కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. అధికారులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని అధికారులకు దారి ఇవ్వాలని కార్మికులతో వాగ్వివాదానికి దిగారు. అయినా కార్మికులు కాతర్ చేయకపోవడంతో రొంగల ఈశ్వరరావుతో సహా పలువురు కార్మికులను పక్కకు లాగే ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు తాసిల్దార్ వెంకటేశ్వరరావు జోనల్ కార్మిక శాఖ అధికారిణి రాణి దృష్టికి సమస్యను ఫోను ద్వారా తీసుకొచ్చారు. జే ఎల్ ఓ ఈ నెల 6 వ తేదీన ఫ్యాక్టరీ యాజమాన్యానికి కార్మికులకు మధ్య చర్చలు జరిపి కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు కొంత శాంతించి ఆరో తేదీన సమావేశం జరిపి తమకు న్యాయం చేయకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనకు అంగన్వాడీ కార్యకర్తల సంఘం సెక్టార్ అధ్యక్షులు కాకరపల్లి సునీత తమ కార్యకర్తలతో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, కార్మిక నాయకులు ఏ వీరబాబు కె చక్రధర్ గోవింద్ ధర్మాజీ లోవరాజు అన్నపూర్ణ వరలక్ష్మి సత్య చంటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళ కార్మికులు ఉన్నారు.

## పార్కులను సక్రమంగా నిర్వహించాలి

**– నల్లా ఛానెల్ కన్వెయిర్ బెల్ట్ లను వెంటనే మార్పు చేయాలి**
**– కేతన్ గార్గ్ కమిషనరు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నగరంలోని పార్కులను ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా తీర్చిదిద్దాలని కమిషనరు కేతన్ గార్గ్ ఆదేశించారు. అలాగే ఎన్.ఆర్.సి.పి. పంపింగ్ స్టేషన్ వద్ద గల కన్వెయిర్ బిల్టులను వెంటనే మార్పు చేయాలని ఆదేశాలు జారీ చేసారు. ది.30-12-2024 సాయంత్రం ఎన్.ఆర్.సి.పి. పంపింగ్ స్టేషను వద్ద గల డ్రైన్లలో నుండి చెత్తను పైకి తీసుకొస్తున్న కన్వెయిర్ బెల్టులను వెంటనే మార్పు చేయాలని కన్వెయిర్ బెల్టుల యొక్క పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. తదుపరి 10 వ వార్డులోని సాయినగర్ మరియు 17వ వార్డులోని సాయికృష్ణ నగర్ పార్కులను సందర్శించి వాకింగ్ చేస్తున్న వారితో సంభాషించారు. పార్కు నిర్వహణతో పాటు, స్థానిక సమస్యలను వారినడిగి తెలుసుకున్నారు. వాకింగ్ ట్రాకును సరిచేయాలని, జిమ్ ఎక్విప్మెంటుకు రిపేరు వెంటనే చేయాలన్నారు. త్రాగునీరు, చిన్నపిల్లల ఆడుకునే పరికరాలు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. సాయినగర్ పార్కులో కూడా వాకింగ్ ట్రాకును పరిచేయాలని మొక్కలు పెంచాలని ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటుకు అంచనాలు తయారుచేయాలని ఆదేశించారు. పార్కులోని మరియు పార్కు బయట లైటింగ్ ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మదర్సా ఆలీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రీటా, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు విరూపాక్షరావు, యింజనీరింగ్ సిబ్బంది, ఎమినిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## నాబార్డ్ ఆధ్వర్యంలో రొయ్యల రంగానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాం

**– ప్రగతి పథకం అమలు కార్యక్రమం ద్వారా ప్రగతి లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నాం**
**– చిన్న, మధ్య, భారీ ఆక్వా పెంపకం ద్వారా ప్రోత్సహం అందించే ప్రయత్నం చేస్తున్నాం**
**– దేశీయ రొయ్యల ఉత్పత్తిలో ఇక్కడి నుంచి 70 శాతం ఇక్కడే నుంచి రావడం జరుగుతోంది**
**– నాబార్డ్ సిజిఎం ఎం.ఆర్ గోపాల్**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** చేపలు, రొయ్యల సాగు చేస్తున్న రైతులకు నాబార్డ్ కొండంత ఆసరాగా నిలుస్తు, ఆక్వా రంగం అభివృద్ధికి రొయ్యల రంగానికి ఆర్థిక సహాయాన్ని అందించడంలో నాబార్డ్ ముఖ్యమైన పాత్రను పోషిస్తుందని నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎంఆర్ గోపాల్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక లాహాస్పిన్ హోటల్ సమావేశమందిరంలో రాష్ట్ర మత్స్య శాఖ సహకారంతో నాబార్డు అధ్వర్యంలో రొయ్యల పెంపకంపై ఉభయ గోదావరీ జిల్లాల వారి రైతులతోనిర్వహించిన ప్రాంతీయ అవగాహన సదస్సుకు నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎంఆర్ గోపాల్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో నాబార్డ్ సి జి ఎం(హెచ్.ఓ)డా. ఏ.వి. భవాని శంకర్, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ లాల్ మహమ్మద్, ఏజిఎం ఎస్ఎల్.బిసి శ్రీనివాస దాస్యం, ఎన్ఎఫ్డిబి డా. ఏవి మాధురి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.జో కె.కిజాకుడన్, ఎంపిఈడిఏ జాయింట్ డైరెక్టర్, విజయకుమార్ యరగల్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎంఆర్ గోపాల్ మాట్లాడుతూ రొయ్యల రంగానికి ఆర్థిక సహాయాన్ని అందించడంలో నాబార్డ్ ముఖ్యమైన పాత్రను పోసిస్తుందన్నారు. భారతదేశంలో రొయ్యల పెంపకం, ప్రాసెసింగ్ మరియు ఎగుమతి యొక్క భవిష్యత్తును వ్యూహరచన చేయడంపై దృష్టి సారించిందన్నారు. రొయ్యల ఉత్పత్తి మరియు ఎగుమతులను పెంపొందించడానికి సహకార ప్రయత్నాల ప్రాముఖ్యతను వివరించారు. రొయ్యల సంతానోత్పత్తి కోసం న్యూక్లియస్ బ్రీడింగ్ కేంద్రాల స్థాపనకు ఆర్థిక సహాయం అవసరమన్నారు. ఆక్వాకల్చర్ & ఫిషరీస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశీయంగా మరియు ప్రపంచవ్యాప్తంగా రొయ్యల పరిశ్రమలో కీలక పాత్రను పోషిస్తున్న వహిస్తుందాన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మత్స్య, ఆక్వా రంగం ద్వారా 70 శాతం ఉత్పత్తి ఉందన్నారు. ఆక్వా రంగంలో అభివృద్ధిపై మొదటి విడత కార్యక్రమాన్ని ఆగస్టు 9 విజయవాడలో నిర్వహించడం జరిగిందన్నారు. 974కి.మీ . విస్తారమైన తీర ప్రాంతాన్ని కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ ఎక్స్ పోర్ట్స్ లో రికార్డు స్థాయి వృద్ధి నమోదవుతోందన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి చైనా,యూఎస్ఏకు నాణ్యతతో కూడిన ఎగుమతులు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఆక్వా రంగం ప్రగతి లక్ష్యంలో భాగంగా సన్న, మధ్య కార్పోరేట్ స్థాయి రైతులు అభివృద్ధికి నాబార్డు రుణ సౌకర్యాన్ని కల్పిస్తూ సహకరిస్తుందన్నారు .ప్రతి కుటుంబం నుంచి వ్యాపారవేత్తలు తయారు అయ్యి ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర 2047 ప్రారంభించారన్నారు.క్వాలిటీ గల మంచి సీడ్‌ను వలన ఉత్పత్తి బాగుంటుందన్నారు.రాష్ట్రియంగా ఆక్వా, మత్స్య సంపద సృష్టి రాష్ట్ర జిడిపి వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ అవగాహన సదస్సు ఆక్వా సాగులో రైతులకు ఎంతో ఉపయోగకంగా ఉంటుందని పేర్కొన్నారు. నాబార్డ్ సి జి ఎం(హెచ్.ఓ)డా. ఏ.వి. భవాని శంకర్ మాట్లాడుతూ ప్రపంచంలో భారత్ దేశం ఉత్పత్తుల్లో రెండో స్థానంలో ఉందన్నారు. గత ఏడు సంవత్సరాలుగా వ్యవసాయ అనుబంధ రంగాలతో పోలిస్తేమత్స్య ఉత్పత్తుల విభాగానికి సంబంధించి ఏడు శాతం అభివృద్ధిలో ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా రొయ్యల ఎగుమతిలో రెండవ స్థానంలో ఉందగా, ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందన్నారు. రొయ్యల పెంపకం వలన వేలాది మందికి ఉపాధి అవకాశాలు ఏర్పాడ్డాయన్నారు.ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఆక్వారంగాన్ని అభివృద్ధి పరచటంతోపాటు సమస్యలను అధికమించేందుకు భారత ప్రభుత్వం కొన్ని ప్రోత్సాహాలను అందిస్తుంది అన్నారు. ఇప్పటివరకు మనం సీడ్స్ ను బయట నుంచి తీస్తున్నామన్నారు. భారత ప్రభుత్వం ఈ రంగానికి సంబంధించి నిధులు కేటాయింపులో రు.2600 కోట్లు(54%)తో టిఎంఎంఎస్ వై క్రింద మంజూరు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మత్స్య పరిశ్రమ అభివృద్ధి దిశగా దిగుమతి పై వున్న సుంకం 15 నుంచి ఐదు శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. బ్యాంకర్స్ నాబార్డ్ ద్వారా సీడ్, ప్రాసెసింగ్, ఎగుమతులకు సంబంధించి రుణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులను ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక ఆక్వారంగాన్ని మరింత అభివృద్ధి చెందే దిశగా తీసుకువెళ్లాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఎగుమతుల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా తోడ్పడిందన్నారు. రొయ్యల పెంపకం పద్ధతుల కోసం నిబంధనలు మరియుప్రభుత్వం స్థిరమైన మార్గదర్శకాలను ప్రవేశపెట్టిందన్నారు.

## బాధిత బాలికకు రక్షణ కల్పించాలి

**– ధన్వంతరి నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి**

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో అరెస్ట్ అయిన పాస్టర్ కుటుంబ సభ్యులు బాధిత బాలిక కుటుంబంపై దాడులకు తెగబడుతున్నారని బాధిత బాలిక కుటుంబానికి చట్టపరంగా రక్షణ కల్పించాలని ధన్వంతరి నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణ కోరారు. రానున్న నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఫాస్టర్ కుటుంబ సభ్యుల నుండి బాధిత బాలిక కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం రాష్ట్ర నాయి బ్రాహ్మణ మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఎస్పీ కార్యాలయం లో కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుందరపల్లి గోపాలకృష్ణ మాట్లాడుతూ డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని సాకు చెప్పి ఒంటరిగా ఉన్న మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో అరెస్టయిన పాస్టర్ కుటుంబ సభ్యులు బాధిత బాలిక కుటుంబ సభ్యులపై దాడులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని నూతన సంవత్సర వేడుకలు నేపథ్యంలో దాడులు జరిపేందుకు మరిన్ని అవకాశాలు ఉన్న నేపథ్యంలో బాధిత బాలిక కుటుంబ సభ్యులకు పోలీసు వారు రక్షణ కల్పించాలని కోరారు. నిందితుడైన పాస్టర్ ను కఠినంగా శిక్షించాలని బీసీ సంఘాల తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు చీట్టాబత్తుల నాగబాబు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మేడూరు వీర్రాజు, జిల్లా నాయకులు తణుకు సూర్య, రాజమహేంద్రవరం గౌరవాధ్యక్షులు నందనాపల్లి సత్యనారాయణ, రాజమండ్రి పట్టణ అధ్యక్షులు కందికొండ అనంత, ర్యాలీ సత్తిరాజు, కరాచి శ్రీను, చింతలపూడి ప్రసాద్, భారతీయ జనతా పార్టీ యువమోర్చా నాయకులు గోపిశెట్టి శివకృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

# "శ్రీ అగస్త్య"లో ఆనందోత్సాహాల మధ్య ఫుడ్ ఫెస్టివల్

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** పసిపిల్లల కేరింతలు, ఉపాధ్యాయుల ఉద్బోధల మధ్య సోమవారం ఉదయం కాకినాడ శాంతినగర్‌లోగల శ్రీ అగస్త్య వశిష్ట క్యాంపస్‌లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. శ్రీ అగస్త్య విద్యా సంస్థల డైరెక్టర్ డి.నాగేశ్వరరావు (డిఎన్ఆర్) సూచనల మేరకు ఈ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.ఈఫెస్టివల్‌ను ప్రారంభించిన ఆ సంస్థ ఉద్యోగి, సీనియర్ పాత్రికేయులు అల్లుమల్లు ఏలియా మాట్లాడుతూ చిన్నతనం నుండే ఆహార అలవాట్లు, అలాగే షేరింగ్ అండ్ కేరింగ్ విధానం తెలుసుకునేందుకు ఇటువంటి ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మిలు మాట్లాడుతూ ఈ ఫుడ్ ఫెస్టివల్ ద్వారా విద్యార్థుల్లో ఆహారపు విలువలు, ఆహారాన్ని తీసుకునే విధానం, ఆహారం తీసుకోవడంలో తెలుసుకోవాల్సిన జాగ్రత్తలను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఫెస్టివల్ ప్రతిష్టాత్మక రీతిలో నిర్వహించేందుకు సహకరించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు, మాథ్స్ ఫ్యాకల్టీ పల్లవి, ఏజీఎం జి.ఎస్.తోపాటు బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కిషోర్ వికాసం..

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో కిషోరి వికాసం- మండలం స్థాయి శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ శిక్షణా తరగతుల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకినాడ జిల్లా ఎంపీపీల సంక్షేమ సంఘం ఆధ్యక్షులు మరియు ఎంపీపీ ఏలేశ్వరం మండలం గొల్లపల్లి బుజ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారి పద్మావతి ఎంపీడీఓ సూర్యనారాయణ మండల తాసిల్దార్ వెంకటశ్వరావు ఏలేశ్వరం మండలం సబ్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వర రావు, మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ శ్రీ లక్ష్మి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డ్వాక్రా మహిళలు లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని హుండీల ఆదాయం రూ 1,52,58,438లు

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో సోమవారం నాడు హుండీల ఆదాయాన్ని నిత్య కళ్యాణమండపంలో , దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు, చైర్మన్ ఐ.వి.రోహిత్ సమక్షంలో లెక్కించారు. ఈ లెక్కింపులో బంగారం 16 గ్రాములు, సిల్వర్, 745 గ్రాములు, యూఎస్ఏ డాలర్స్ 1901, మలేషియా రిగ్గిట్ 105, కెనడా డాలర్స్ 15, సౌదీ అరేబియా మొనేటరీ 1230, యూరో యూరొస్ 35, ఆస్ట్రేలియా డాలర్స్ 25, ఇంగ్లాండ్ పౌండ్ 15, సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఓమెన్ బైస 200, సింగపూర్ డాలర్స్ 62, 1 కోటి, 58 లక్షల, 58 వేల, 438 రూపాయలు వచ్చిందని దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ లెక్కింపులో సేవకులు, దేవస్థానం సిబ్బంది, పురోహితులు, నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యంగిర హోమం

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం క్షేత్ర పాలకురాలైన శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా ప్రత్యంగిర హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైదిక కమిటీ సభ్యులు పురోహితులు అర్చకుల ఆధ్వర్యంలో జరిపించే ప్రత్యంగిరా హోమం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సుదీర్ఘంగా రెండు గంటలపాటు నిర్వహించారు. పూజలో అన్ని రకాల పండ్లు పూజా ద్రవ్యాలు కలిపి మూటగట్టి పూర్ణాహుతితో అగ్ని దేవునికి సమర్పించి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ సమర్ధ పనితీరుతోనే నేరాల తగ్గుముఖం

**– జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్**

**– కాకినాడ జిల్లా పోలీస్ 2024 వార్షిక నివేదిక**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. ద్వారకా తిరుమలరావు ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా పోలీస్ శాఖ సమర్ధవంతంగా పని చేయడం వల్లే 2024వ సంవత్సరంలో నేరాలు గణనీయంగా తగ్గాయని కాకినాడ జిల్లా ఎస్.పి.విక్రాంత్ పాటిల్ మీడియాకు తెలియచేశారు. ప్రభుత్వం నుండి పూర్తి సహకారం లభించడం, పోలీసింగ్‌లో వినూత్న ఒరవడిని సృష్టించడం వల్లనే ఇది సాధ్యమైనదని, మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో 2025లో మరింత మెరుగైన పోలీసింగ్, సేవలను అందిస్తామని వారు తెలియచేశారు. రోడ్డు ప్రమాదాల వలన జరిగిన మరణాల కేసులు 2023లో 295 నమోదు కాగా, 2024లో 287 కేసులు నమోదైనవి. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన ప్రమాదాల కేసులు కూడా తగ్గుముఖం పట్టాయన్నారు. జిల్లాలో జోన్‌ల వ్యవస్థ ఏర్పాటు, స్టాప్–వాచ్–గో వంటి వినూత్న కార్యక్రమాల వల్ల, బ్లాక్ స్పాట్ ల ఐడెంటిఫికేషన్ మరియూ రెక్టిఫికేషన్, ప్రమాద సమయాలను గుర్తించి ఆ సమయాల్లో పోలీసు నిఘా, ఎన్‌ఫోర్సుమెంట్ పెంచడం వల్ల రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయన్నారు. కాకినాడ జిల్లాలో విస్తృతంగా చేపడుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా రోడ్డు ప్రమాదాల గణాంకాలలో తగ్గుముఖం పట్టాయని, 2023 సంవత్సరముతో 5805 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా, 2024 సంవత్సరములో 7879 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. పెరుగుదల శాతం 36% గా ఉండటం రోడ్డు ప్రమాద మరణాలు నివారించడానికి సాధ్యపడిందన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వ్యక్తులపై 2023వ సంవత్సరంలో 6785 కేసులు నమోదు చేయగా 2024వ సంవత్సరంలో 7698 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. 2023లో 21 హత్య కేసులు నమోదు కాగా, 2024లో 28 కేసులు నమోదయ్యాయన్నారు. క్రైమ్ బీట్స్‌ను రీ–ఆర్గనైజ్ చేయడం, నిరంతర పర్యవేక్షణ, టెక్నాలజీ వినియోగం, జైలు నుండి విడుదల అయిన నేరస్తులపై నిఘా, ఎల్‌హెచ్ఎంఎస్ పై అవగాహన, పొరుగు జిల్లాలతో సమన్వయం, అనుమానితుల వేలి ముద్రలను సరిపోల్చడం ద్వారా దొంగతనాల తగ్గుదలకు కార్యాచరణ చేయడం జరిగిందని, దాంతో 2024లో నేరస్తులను గుర్తించడం మరియ రికవరీ శాతం బాగా పెరిగాయని వెల్లడించారు. మహిళల రక్షణ కోసం విజబుల్ పోలీసింగ్, మహిళా రక్షక్ కార్యక్రమాల పటిష్ట అమలు, నేర ప్రభావిత ప్రదేశాల జియో మ్యాపింగ్, మహిళా పోలీసుల పర్యవేక్షణ తదితర చర్యల ద్వారా మహిళపై జరిగే తీవ్ర నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. అదే విధంగా వర కట్న హత్యలు, ఆత్మహత్య ప్రేరిత నేరాలు, కిడ్నాపులు, వరకట్న చావులు కూడా తగ్గుముఖం పట్టాయన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీలపై జరిగే నేరాలు కూడా తగ్గుముఖం పట్టేలా గ్రామ సందర్శనలు, నేర ప్రభావిత ప్రదేశాలను గుర్తించి నిఘా ఉంచడం, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, జిల్లా రివ్యూ మీటింగులు, నేరస్తుల పట్ల కఠినమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సైబర్ & సోషల్ మీడియాపై, 1930 (సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్ హెల్ప్ లైన్ నెంబర్ గురించి), ప్రజలకు, విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సులు జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో, ముఖ్యమైన కూడళ్ళలో, వివిధ పాఠశాలలు, కళాశాలలందు, ఫ్లెక్స్‌ల ద్వారా, సైన్ బోర్డుల ద్వారా పోలీసు వారు మరియు కళాజాత బృందాలతో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 2024లో 34 గంజాయి రవాణా కేసులు నమోదు కాగా, 87 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి 26 వాహనాలను, 1337.099 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొనడమైనదన్నారు. దొంగలించబడిన/చోరి చేయబడ్డ సెల్‌ల యొక్క బాధితుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో, బాధితులను ఆదుకోవాలనే సదుద్దేశంతో మోబి ట్రాక్ – కాకినాడ పోలిస్ సేవల ద్వారా మొత్తం సుమారు రూ.2,41,16,000/–విలువ గల 1791 పోగుట్టుకున్న / దొంగలించబడిన సెల్ ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు తిరిగి ఇవ్వడం జరిగిందన్నారు.ప్రజలకు పోలీసులు మరింత చేరువ అయ్యేలా వివిధ కార్యక్రమాలను రూపొందించుకొని అమలు చేయడం,రౌడీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవడం, రోడ్డు ప్రమాదాలను నివారించేలా కార్యాచరణ రూపొందించుకొని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ భాగస్వామ్య శాఖలతో సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాద రహిత కాకినాడ జిల్లా లక్ష్యంగా పని చేయడం వంటి ముందస్తు ప్రణాళికలతో ముందుకు సాగుతామని జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్ వెల్లడించారు.

## అమితాషాను బర్తరఫ్ చేయాలి - సీపీఎం నిరసన

సామర్లకోట, మేజర్ న్యూస్ : అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను తక్షణం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం సామర్లకోట పట్టణ కమిటి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ దిశా,దశ నిర్దేశించడంలో ముఖ్య భూమిక పోషించారు అన్నారు. ప్రజలమైన మనం పరిపాలించుకునే విధంగా ప్రజాస్వామ్య యుతమైన రాజ్యాంగాన్ని నిర్మించారని తెలిపారు. రాజ్యాంగ నిర్మాతని అవమానిచడం బీజేపీకి అలవాటుగా మారిపోయిందన్నారు. రాజ్యాంగ పదవిలో ఉంటూ రాజ్యాంగ నిర్మాతను అవమానకరంగా మాట్లాడడం చాలా దారుణం అన్నారు. మాకు అధికారం ఇస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తానన్న బిజెపి అమిత్ షా ను సమర్ధించడంలో వెనుకాడడం లేదన్నారు. లౌకిక భారతాన్ని కాపాడుకోవడం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ముందు ఉంటామని చెప్పుకొచ్చే బీజేపీ వాటిని తుంగలో తోకుతుందన్నారు. అమిత్ షాను తక్షణమే భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం యువజన శాఖ కార్యదర్శి కరణం గోవిందు రాజు సభ్యులు కె.ఏడుకొండలు, బాలం హరి, డి వై ఎఫ్ ఐ నాయకులు ఐటి వీరబాబు,కూనిరెడ్డి అప్పన్న, దారపురెడ్డి క్రాంతి,నరసింహ మూర్తి, , అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానపరిచే వ్యాఖ్యలు చేసిన అమీత్‌షాపై చర్యలు చేపట్టాలి-సిపిఎం నిరసన

**రాజవొమ్మంగి,మేజర్న్యూస్ :**కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పైఇటీవల రాజ్యసభ లో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈనిరసన కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతారామారావు హాజరై మాట్లాడారు.పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్‌షాఅహంకారపూరిత, అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు.అంబేద్కర్ కేవలం ఒక సామాజిక వర్గానికే కాదు, యావత్తు భారతదేశానికి మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.75ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా ఎన్నికైన పాలకులు ఆరాజ్యాంగ రూపకర్తలపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం హోం మంత్రి పదవి నుండి తొలగించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిమకు అమీత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబు,పార్టీ మండల నాయకులు పి పాపారావు,టి శ్రీను, రామరాజు,సింగిరెడ్డి అచ్చారావ్,బుడమ బాబురావు,కుంజం జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ పాత్ర & భాద్యత అనే అంశంపై చర్చా పోటీ

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** సనాతన ధర్మం గురించి అందరికి తెలిసినట్లయితే దాని గొప్పతనం మరియు భారతదేశం యొక్క గొప్ప తనం అర్థమవుతుందని శ్రీ మాతా సేవ ట్రస్ట్ చైర్మన్ సి.వి.జి.శాస్త్రి అన్నారు. సోమవారం స్థానిక ఎ.బి.ఎన్ & పి.ఆర్ ఆర్ కళాశాలలో ఆడపిల్లలకు నిర్వహించిన భారతీయ సనాతన ధర్మ పరిరక్షణలో స్త్రీ పాత్ర & భాద్యత అనే అంశంపై చర్చా పోటీ కి అయన అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ ప్రిన్సిపాల్ ఎన్. వి.సుబ్బారావు మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉంటే అన్ని ధర్మాలు పాటించబడతాయి అన్నారు. చిన్న కుటుంబ పెద్దలు వారిక ధర్మాలను గురించి తెలపాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.రామ్మోహన్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అవగాహన కలుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతు ందన్నారు. మొత్తం18 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా సి.వి.జి శాస్త్రి, జి.బి.వి.సుబ్రహ్మణ్యం సిహెచ్. రమాదేవి పాల్గొన్నారు. కార్యక్రమ సంధాన కర్తలుగా శ్రీ మాత ట్రస్ట్ ట్రస్టీ డా.నండూరి నారాయణ వ్యవహరించారు. కోఆర్డినేటర్ డా.ఎల్లాప్రగడ.రమేష్, నండూరి శరత్, మరియు కళాశాల అధ్యాపకులు డి.రామలింగేశ్వర రావు,పిల్లి మురళీధర్, బి.శ్రీనివాస్, వి.రవీంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి మండల తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రతి మండల తాహసిల్దార్ కార్యాలయంలో జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను అక్కడ అంద చేయాలని రెవిన్యూ డివిజన్ అధికారి రాణి సుస్మిత పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కా ర్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాణి సుస్మిత మాట్లాడుతూ "పిజి ఆర్ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి ఈ రోజు 7 అర్జీ లను స్వీకరించడం జరిగింద న్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కా లవ్యవధిలో పరిష్కరించి దర ఖాస్తు దారునికి తగిన న్యా యం చేయాలని క్షేత్ర స్థాయి అధికారులకు సూచించారు. మీ కోసంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక రోజు ముందే ఫించన్లు పంపిణీ

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలంలో 19 గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తము 4,516 పింఛనుదారులకు ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు రంపచోడవరం ఎంపీడీవో సుండం శ్రీనివాస్ దొర సోమవారం తెలిపారు. పింఛనుదారులకు చెల్లించాల్సిన మొత్తము సొమ్ము రూ.1,87, 85,000లు డిసెంబర్ 31వ తేదీన గ్రామాలలో పింఛనుదారులకు వారి ఇంటి దగ్గర బట్వాడా చేయబడుతుంద న్నారు. మండలంలో వృద్ధాప్య పింఛన్లు 2489, వితంతువు పింఛన్లు 1450, ఒంటరి మహిళా పింఛన్లు 98, అంగ వైకల్యం పింఛన్లు 372, అభయ హస్తం పింఛన్లు 75, ఇతర పింఛన్లు 32 మొత్తం 4,516 మంది పింఛనుదారులకు సచివాలయం సిబ్బంది తెల్లవారు జామునుండే పంపిణీ చేస్తారని ఎంపిడివో సుండం శ్రీనివాస్ దొర తెలియజేసారు.

## జిల్లాలో డిసెంబర్ 31న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**– జిల్లాలో 2.73 లక్షల మందికి రూ.116.08 కోట్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి**

**– నూతనంగా జిల్లాలో స్పౌజ్ పింఛను కింద 261 మందికి ఎన్టీఆర్ భరోసా లబ్ధి – జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక భద్రత కింద ప్రతినెల వృద్ధులు, వితంతు, ఒంటరి, దివ్యాంగులు, దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులు, కళాకారులకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగా డిసెంబర్ 31న పంపిణి చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2 లక్షల 73 వేల 202 మందికి 116.08 కోట్ల రూపాయలు సామాజిక భద్రత కింద వివిధ రకాల పింఛన్ల లబ్ధిదారులకు అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2025 జనవరి మాసం ఎన్టీఆర్ భరోసా పింఛను జనవరి మొదటి తేదీన పంపిణీ చేయవలసి ఉండగా ఒకటో తేదీ కొత్త సంవత్సరం కారణంగా ప్రభుత్వం ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31, మంగళవారం ఉదయం 6 గంటల నుంచి పింఛన్ల పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు. గ్రామ/వార్డ్ సచివాలయాల సిబ్బంది పింఛను దారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ల అందించడం జరుగుతుందని, 31వ తేదీ మంగళవారం నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం మండలస్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా పింఛన్లు పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని జరగాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకున్న నిర్ణయం ప్రకారం డిసెంబర్ 15 లోపు చనిపోయిన పింఛన్ దారుని భార్యకు(స్పౌజ్ పింఛను) పింఛను అందించాలని నిర్ణయించడంతో జిల్లాలో 261 మందికి స్పౌజ్ పింఛను అందించేందుకు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. వీరికి కూడా 31 వ తేదీనే పింఛన్ల పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వెల్లడించారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలుగా శ్రీకాంత్, ఎం.గంగా సూరిబాబు ఎన్నిక

అన్నవరం, మేజర్ న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా 29వ జిల్లా మహాసభల్లో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ 20మందితో ఎన్నికయ్యారు అని రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ 29వ జిల్లా మహాసభల్లో 9 తీర్మానాలను ఆమోదించడం జరిగింది. విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నిధులు కేటాయించి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు నిధులు కేటాయించి, ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని, ఎయిడెడ్ కళాశాలకు ఎయిడ్ కొనసాగించాలని, విద్యార్థినులపై అత్యాచారాలను, దాడులను అరికట్టాలని, పెండింగ్‌లో ఉన్న విద్యార్థిని అసద్విని బకాయాలను విడుదల చేయాలని, ఈ సంవత్సరం నుండే అందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్ షిప్ ఇవ్వాలని, విద్యార్థి సంఘాలకు విద్యాసంస్థల్లో ఎన్నికల నిర్వహించాలని, రాష్ట్రంలో జిల్లాలో కొత్త యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని తీర్మానాలు 29వ జిల్లా మహాసభ ఆమోదించడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులుగా వరహాలు, వాసు, సాయిత్, జిల్లా సహాయ కార్యదర్శులుగా మణికంఠ, చిన్ని, సిద్దు, సంజాయి కమిటీ సభ్యులుగా వంశి, లోవరాజు, వడ్డీ కాసులు, నాని, అరుణ్, లలిత, గోపాల్ కృష్ణ, జయరాం, విపిన్ కుమార్, సంతోష్, అమృత ఎన్నికయ్యారు. నూతన కమిటీ జిల్లాలో ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణకై రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఒకే బండిపై ముగ్గురు ప్రయాణించడం, సైలెన్సర్లు తీసి శబ్ద కాలుష్యంతో వాహనాలు నడపడం, డీజే లు, రికార్డింగ్ డాన్సులు నిర్వహించడం తదితర చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసామన్నారు. మైనర్‌లు వాహనాలు నడిపినా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలిగినా, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై నాగేశ్వరరావు హెచ్చరించారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన,

## అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి -కర్నాకుల డిమాండ్

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని, డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు, రంగవల్లి నగర్‌లో నిరసన ధర్నా ను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ ,అంబేద్కర్ అంటూ అనడం ఫ్యాషన్ అయిపోయింది అదేదో దేవుని స్మరించుకుంటే స్వర్గానికి వెళ్తారు అంటూ..... అంబేద్కర్‌ని కించపరుస్తూ, అవమానకరంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి రాజ్యాంగం పట్ల వారికి ఉన్న విషాన్ని వెళ్లకకుతున్నారన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ఖండించవలసిన ప్రధాని మోడీ సమర్ధించడమే దీనికి ఉదాహరణ అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుధర్మాన్ని తీసుకురావాలనే కుట్రలతో బి.జె.పి వ్యవహరిస్తుందన్నారు. మతాన్ని, దేవుళ్లను అడ్డుపెట్టుకుని ఇప్పటికే దేశాన్ని కార్పొరేట్ శక్తుల చేతులకు అప్పగించారని, ప్రజలను పక్కదోవ పట్టించడానికీ, ప్రజల మధ్య విభేదాలు పెంచడానికి బిజెపి నాయకులకు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. అమిత్ షా అంటున్నా స్వర్గం ఏమోగానీ, బిజెపి ప్రభుత్వం నరకం చూపిస్తుంది అన్నారు. నేరచరిత్ర ఉన్న మీకు ప్రపంచ మేధావి అత్యున్నత విద్యావంతుడైన, ఈ దేశ దశ, దిశ నిర్దేశించిన అంబేద్కర్ పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. తక్షణమే అమిత్ షా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు ఆయన క్షమాపణలు చెప్పాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మా పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ డివిజన్ నాయకులు డిసెట్ సురేష్, కొండెపూడి మంగమ్మా, కరుణ, రామారావు తదితరులు నాయకత్వం వహించారు.

## న్యాయవాదులతో మానిటరింగ్ కమిటీ సమావేశం

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సోమవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం నందు 9వ అదనపు జిల్లా జడ్జి ఎమ్. మాధురి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యధర్శి కె. ప్రకాష్ బాబు లు ప్యానల్ న్యాయవాదులు మరియు డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 9వ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి ఎమ్. మాధురి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యధర్శి కె. ప్రకాష్ బాబు మాట్లాడుతూ , వివిధ కేసులలో ఉచిత న్యాయ సహాయం అందించేందుకు నియమించబడిన న్యాయవాదులతో ఆయా కేసుల పురోగతి గురించి తెలుసుకున్నారు. ఈ కేసులను సత్వరం పరిష్కరించాలని, దీనికి సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు. క్రిమినల్ కేసులుకి సంబంధించి బెయిల్ కోసం వేసిన అర్జీల వివరాలు తెలుసుకున్నారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న కమ్యూనికేషన్స్ ఎస్పి సూర్య కుమార్

**అన్నవరం,మేజర్న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దర్శనార్థం కమ్యూనికేషన్ ఎస్పి సూర్యకుమార్ కుటుంబ సమేతంగా శ్రీ సత్యదేవుని సన్

# 5 కేజీల గంజాయితో ఇద్దరు వ్యక్తుల అరెస్టు

**కరప, మేజర్ న్యూస్ :** కరప మండలం నడుకుదురు గ్రామ పూర్ణ ఫంక్షన్ హాల్ వెనక ఉన్న సాయిబాబా గుడి దగ్గర గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారనే సమాచారం రాగ సదరు సమాచారంపై కరప ఎస్ఐ టీ.సునీత దాడులు నిర్వహించారు. సిబ్బంది నడకుదురు గ్రామ శివారుకు వెళ్ళగా అక్కడ ఇద్దరు వ్యక్తులు కిలో శ్రీను, రమేష్ అనేవారు 5కేజీల గంజాయి కలిగి ఉన్నారని, వారి వద్ద నుండి మధ్యవర్తుల సమక్షంలో గంజాయి సీజ్ చేసి వారిని అరెస్టు చేసి కరప పోలీస్ స్టేషన్‌కి తీసుకుని వచ్చి వారిపై క్రైమ్ నెంబర్ 248/2024 అండర్ సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యూ 20(మ)(2)(బి) ఎన్‌డిపిఎస్ యాక్ట్‌గా కేసు నమోదు చేసమని తెలిపారు. ఈ దాడుల్లో విఆర్ఓ, ఏఎస్ఐ సూరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు దుస్తులు పంపిణీ చేసిన సొసైటీ సభ్యులు

**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** రాహుల్ రూ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు కుంచే చిన్న సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుపేదలకు బట్టలు చీరల పంపిణీను సొసైటీ గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సొసైటీ సభ్యులు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కుంచే సత్య రాహుల్ కుంచే వెంకటరమణ, వెంపటి కృష్ణమూర్తి, కుంచే విజయ కుమారి, గంధ్రోతు సతీష్ బాబు, కోణాల బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల బాదుడు జగన్‌దే

**– విద్యుత్ చార్జీలు పెంచిన వారే నిరసనలు చేయడం విడ్డూరం**
**– రూరల్‌లో 53 వేల సభ్యత్వాలతో జిల్లా ఫస్ట్**
**– కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** జగన్ అవినీతి వలనే రాష్ట్రంలో విద్యుత్ భారాలు అని కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. కో-ఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి లు తమ శ్రేణులతో కలిసి ఇంద్రపాలెం గ్రామంలో పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి కల్యాణ మండపం లో తెదేపా సభ్యత్వ నమోదు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ..వైయస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32,166 కోట్ల అదనపు భారం మోపారని అన్నారు. అప్పుడు పెంచిన చార్జీలే ఇప్పుడు అమలు అవుతున్నాయన్నారు. విద్యుత్ రంగంపై రూ.లక్ష 30వేల కోట్లకు పైగా భారాన్ని మోపిన మాజీ సీఎం జగన్ రెడ్డి వినయోగదారునిపై ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రతినెలా అదనపు వసూలు చేసారని వివరించారు. విద్యుత్ చార్జీలు పెంచినవారే నిరసనలు చేయడం విడ్డురంగా ఉందని ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యుత్ సంస్థలపై రూ.49,596 కోట్లు అప్పులు పెరిగాయని, విద్యుత్ వినియోగదారులపై రూ.32,166 కోట్ల అదనపు భారం పడిందన్నారు. జెన్కో విద్యుత్ ప్లాంట్‌లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయి రెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గే ప్రధాన కారణమని అన్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలకు అప్పట్లో రాష్ట్ర ప్రజలు మొత్తం రోడ్లపైకి వచ్చి నిరసన చేశారని, ఇప్పుడు వైసీపీ నేతలు రాజకీయం చేసేందుకే నిరసనబాట పట్టారని అన్నారు. ప్రజలపై చంద్రబాబు అదనపు భారం మోపడం లేదన్నారు. జగన్ ఎన్ని డ్రామాలు ఆడినా, ఎన్ని నిరసనలు చేపట్టిన ప్రజల మద్దతు ఉండబోదని స్పష్టం చేశారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు నమ్మినందు వల్లే నవంబర్ 26న నారా లోకేష్ చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 53 వేల సభ్యత్వాలు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నమోదు చేయించుకోవడం జరిగిందన్నారు. 40 వేలకు పైగా క్రొత్త సభ్యత్వాలు నమోదు అయ్యాయని, 13వేల సభ్యత్వాలు రెన్యూవల్ చేయించుకున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు పాలన కొనసాగుతుందని, దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనన్ని సభ్యత్వాలు తెలుగుదేశం పార్టీ నమోదు చేసిందని అందుకు నిదర్శనమే రాష్ట్రంలో 90 లక్షలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్య వైఖరి, నిధుల దుర్వినియోగంపై ఉపేక్షించడం జరుగదు

**– పన్నుల వసూళ్లలో నిధులను దుర్వినియోగం చేసిన పొరుగు సేవలు సిబ్బంది విధులు నుంచి తొలగింపు, పంచాయతి సెక్రటరీల సస్పెన్షన్**
**– కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, నిధులను దుర్వినియోగం చేసిన వారి విషయంలో ఉపేక్షించె పరిస్థితి ఉండదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీల పరిధిలో శానిటేషన్ నిర్వహణ , విధుల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవరించడం , పన్నుల వసూళ్ల పరంగా పనితీరు నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం , తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ తదితర అంశాల ఆధారంగా సంబంధిత సిబ్బంది పై చర్యలకు ఉపక్రమించడం జరిగిందని తెలిపారు. ప్రజలకి జవాబుదారీతనం కలిగి పౌర సేవలు అందించడం విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బిక్కవోలు మండలం తోస్సిపూడి పంచాయతీ సెక్రటరీ డి . విజయరాజు విధుల్లో బాధ్యతా రాహిత్యంతో వ్యవహరించిన తీరు పై స్థానిక అనపర్తి శాసనసభ్యులు ఫిర్యాదు నేపథ్యంలో విచారణ అనంతరం విధులు నుంచి సస్పెండ్ చెయ్యడం జరిగింది. సీతానగరం మండలం రఘుదేవపురం (ప్రస్తుతం హుకుంపేట) పంచాయతీ కార్యదర్శి కె ఎస్ రాజశేఖర్ నిధుల దుర్వినియోగం పై సస్పెన్షన్ చేస్తూ, వసూలు చేసిన పన్నుల మొత్తంలో దుర్వినియోగం చేయడంపై పొరుగు సేవలు సిబ్బంది టి. లాల్ కుమార్ ను విధులను తొలగిస్తూ, పంచాయతి బిల్ కలెక్టర్ వై. అర్జునుడు ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అదే విధంగా కడియం మండలం దుళ్ళ (ప్రస్తుతం చిన కొండేపూడి) పంచాయతి సెక్రటరీ బి. సరోజ రాణి విధుల్లో నిర్లక్ష్యం కారణంగా సస్పెన్షన్ చెయ్యడం జరిగింది. తాళ్లపూడి మండలం పోచవరం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఈ ఎన్ రామలక్ష్మి తప్పుడు తేదీతో జన్మ దిన ధృవపత్రం జారీ చేసిన విషయములో క్రిమినల్ కేసు నమోదు చెయ్యడం జరిగిందనీ, విధులు నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.

## డా.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు వినతి

**సామర్లకోట,మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణంలో స్టేషన్ సెంటర్‌లోని విమల్ బాట్లింగ్ గొడుగు స్తంభం స్థలంలో "డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎర్పాటు" చేసుకునేందుకు అనుమతి కోరుతూ మాల మహానాడు అధ్యక్షులు లింగం శివప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్ నేతల హరిబాబు తదితరులు సోమవారం మున్సిపల్ కమీషనర్ ఎ శ్రీవిద్య కు వినతిపత్రం అందజేసారు. గతంలో డా. అంబేత్కర్ విగ్రహ ఏర్పాటుకు కౌన్సిల్ ల్లో తీర్మానం జరగగా దాని ఆధారంగా అనుమతి ఇవ్వాలని వారు కోరారు. కాగా తమ వినతి పై కమిషనర్ శ్రీవిద్య శానుకూలంగా స్పందించినట్టు నాయకులు చెప్పారు.

## "పిజిఆర్ఎస్ - మీకోసం"లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి

**– డివిజనల్ కార్యాలయపు పరిపాలన అధికారిణి యం.సుజాత**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని సబ్ కలెక్టర్ కార్యాలయ డివిజనల్ పరిపాలన అధికారిణి యం.సుజాత డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను ఆర్డీఓ తరపున డివిజన్ స్థాయి అధికారులతో కలసి డివిజనల్ పరిపాలన అధికారిణి యం. సుజాత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 14 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.

## రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు)లో ఉన్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను మండలంలోని తొమ్మిది జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు పంపిణి చేసారు. సోమవారం రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు కే.వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాల చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త నందం వీరవెంకట సత్యనారాయణ ఆర్థిక సహకారంతో మండలంలోని తొమ్మిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 611 మంది విద్యార్థిని విద్యార్థులకు జడ్పిటిసి సభ్యులు కుడిపూడి శ్రీనివాసరావు, నందం వీర వెంకట సత్యనారాయణ, ఎస్ఏంసి ఛైర్మెన్ కోట సోమేశ్, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరాజు, సర్వ శిక్ష అభియాన్ అధికారి డి.రమేష్ బాబు చేతులమీదుగా అందించారు. ఎస్‌టియు సంఘసభ్యులు అడపా శ్రీనివాసరావు, కుసుమే కింగ్, పి.మరియన్ రాజు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ చొరవతో పరిష్కారం అవుతున్న నిడదవోలు

**– పెరవలి ఆర్ అండ్ బి ప్రధాన రోడ్డు సమస్య**

**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నుంచి పెరవలి వెళ్ళే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి గుంతలమయంగా మారడం వల్ల , వాహనదారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు, పై సమస్య యొక్క తీవ్రతను కూటమి నాయకులు మంత్రివర్యులు కందుల దుర్గేష్ యొక్క దృష్టికి తీసుకుని వెళ్ళగా ,ఆయన స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్ళి పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి వెంటనే ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా ఆదేశాలు జారీ చేయగా వెంటనే అధికారులు 1.7 కోట్ల రూపాయలతో మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగింది, వీలైనంత త్వరగా ఈ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటించి పూర్తిచేయాలని మంత్రివర్యులు దుర్గేష్ అధికారులకు, గుత్తేదారులకు ఆదేశాలు జారీ చేశారు.ఇదే కాకుండా ఎన్ని సార్లు మరమత్తులు చేసినా కూడా కొన్ని ప్రాంతాల్లో లూజ్ సాయిల్ సమస్య వల్ల రోడ్డు పాడవుతుంది అనే అంశాన్ని పరిశీలించి, అలాంటి నోడ్స్ లను గుర్తించి సుమారు 1.8 %ఎఎ% పరిది అక్కడ శాశ్వత పరిష్కారం కోసంసిమెంట్ కాంక్రీట్ రోడ్డు వేయుటకు అధికారులతో మాట్లాడి 3.1 కోట్ల వర్క్ ప్రపోజల్ కూడా పంపడం జరిగింది,వర్కశాంక్షన్ వచ్చిన వెంటనే పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసి శాశ్వత పరిష్కారం చూపిస్తామని అధికారులు తెలియజేశారు.సమస్యను చెప్పిన వెంటనే పరిశీలించి , సమస్య పరిష్కార మార్గం దిశగా ముందుకు వెళ్తున్న మంత్రివర్యుల మీద నిడదవోలు నియోజకవర్గ ప్రజానికం హర్షాభిమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# డిసెంబరు 31కి పెన్షన్ పంపిణీ ఏర్పాట్లు పూర్తి

**– 2,36,927 మంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద రూ.101 కోట్ల 93 లక్షల 56 వేలు మేర పంపిణి**
**– 9041 క్లస్టర్ ఏరియాలో 5158 మంది పిడివోల ద్వారా పెన్షన్ పంపిణీ -కలెక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జనవరి 2025 నెల ఒకటో పంపిణీ చెయ్యవలసిన 2,36, 927 మందికి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 31 న పంపిణి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. జిల్లా వ్యాప్తంగా పెన్షన్ పంపిణీ కొరకు 9041 క్లస్టర్ ఏరియాలో 5158 మంది పిడివో ల ద్వారా ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సగటున ప్రతి పెన్షన్ పంపిణీ అధికారులకి 46 పింఛన్లు పంపిణి చెయ్యడం జరుగుతుందని తెలిపారు. డిసెంబరు 31 వ తేదీ మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 236927 మందికి 17 కేటగిరిలలో రూ .101, 93,56,000 సంబంధించిన బ్యాంకు బ్రాంచి ద్వారా లబ్దిదారులకు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.మండల వారీగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల దారుల వివరాలు ... అనపర్తి 10231 మంది రూ.43220500, బిక్కవోలు 10557 రూ. 44155000 , చాగల్లు 9296 రూ. 39805000 , దేవరపల్లి 10921 రూ. 46846000 , గోకవరం 10460 రూ 45371500 , గోపాలపురం 9059 రూ.38545500 , కడియం 11836 రూ. 50941000 , కోరుకొండ 12,209 రూ.54211000 , కొవ్వూరు 10083 రూ.43060500 , కొవ్వూరు అర్బన్ 3920 రూ.17271000 , నల్లజర్ల 11446 రూ.48920000 , నిడదవోలు 10374 రూ.44852000 , నిడదవోలు (పట్టణ) 4242 రూ.18739500 , పెరవలి 10249 రూ.43502500 , రాజమండ్రి అర్బన్ 28596 రూ.123906000 , రాజమండ్రి రూరల్ 19691 రూ.85669500 , రాజానగరం 15329 రూ.66598000 , రంగంపేట 8800 రూ.37565500 , సీతానగరం 11472 , రూ.48440500, తాళ్లపూడి 7806 రూ. 33159000 , ఉండ్రాజవరం 10350 మందికి రూ.44576500జిల్లా వ్యాప్తంగా 11 బ్యాంకులకి చెందిన 71 బ్రాంచీల నుంచి నగదు ఉపసంహరణ ప్రక్రియ పూర్తి జిల్లాలోని 512 క్లస్టర్ పెన్షన్ పంపిణీ అధికారులుల అధర్వ్యంలో పెన్షన్ లబ్దిదారులకు ఇంటి వద్దనే పంపిణి చేయనున్నట్లు డిఆర్డిఎ పిడి ఎన్వివిఎస్ మూర్తి తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకల్లో బొకేలు, పూల దండలు, దుశ్శాలువాలు తీసుకురావద్దు

**– పేద విద్యార్థుల చదువుకు ఉపయోగపడే పుస్తకాలతోపాటు తువాళ్ళు, ఇతర కాస్మెటిక్ మెటీరియల్స్ తీసుకురావాలి – జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, మేజర్న్యూస్ :** 2025, జనవరి 01 నూతన సంవత్సరం సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే జిల్లా అధికారులు, ఉద్యోగులు, అభిమానులు, ప్రజలు, నాయకులు, బొకేలు, పూల దండలు, దుశ్శాలువాలు, తీసుకురావద్దని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర జనవరి 1, బుధవారం ఉదయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. వివిధ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు, పేద విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలతోపాటు తువాళ్ళు, ఇతర కాస్మెటిక్ మెటీరియల్స్ స్నానం సబ్బులు, టూత్ బ్రష్, టూత్ పేస్ట్, షాంపూలు, స్నానం సబ్బులు, పుస్తకాలు, పెన్నులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. ప్రతి నూతన సంవత్సరం రోజున జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లా నలుమూలల నుండి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు వస్తుంటారు.

## కలక్టరేట్ పిజిఆర్ఎస్‌లో 120 అర్జీలు స్వీకరణ -కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక క్షేత్ర స్థాయిలో పరిష్కారం లభించే అర్జీ దారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావడం గమనించనట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డీ ఆర్వో టి సీతారామ మూర్తి, సిపివో ఎల్. అప్పలకొండ, డిఎల్డివో లు రాజమండ్రీ పి. వీణా దేవి, కొవ్వూరు శ్లివారెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పీజీ ఆర్ ఎస్ లో 120 అర్జీలు స్వీకరించడం జరిగిందనీ, వాటిలో రెవిన్యూ 65 , పి ఆర్ 19 , పురపాలక 14, ఇతర శాఖలకు చెందిన అర్జీలు 22 ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో వస్తున్న అర్జీలలో ఎక్కువ అర్జీలు క్షేత్ర స్థాయిలో పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ప్రజల నుంచి వస్తున్న అర్జీలకి పరిష్కారం లభించే అవకాశం ఉందని, ఆమేరకు ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం జరగాలని కలెక్టరు ఆదేశించారు. గ్రామ స్థాయిలో ప్రజలకి ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానికంగా ఉండే మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ లో అందచేయాలని తెలియ చేయండి అని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి శాఖల వారీగా టేబుల్స్ ఏర్పాటు చేసి, ఆయా జిల్లా అధికారి వద్దకి నేరుగా ఫిర్యాదు దారుడునీ పంపి సమస్యను వ్యక్తిగతంగా వివరించే వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పటికే పలుసార్లు అర్జీ దారుడు వొచ్చి సమస్య పరిష్కారం కానీ ఎడల నేరుగా సంబంధిత అధికారులు నుంచి వివరణ తీసుకోవడం జరుగుతుందని కలెక్టరు ప్రశాంతి తెలిపారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు జిల్లా లో డైరెక్టు గ్రీవియన్స్ విధానంలో మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, జవాబు దారీతనం పెంచడానికి జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## కోడిపందాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు

**జగ్గంపేట, మేజర్న్యూస్ :** మామిడాడ గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద గ్రామస్తులతో జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఎస్ఐ రఘునందన్ రావు గ్రామంలో ఎటువంటి కోడిపందాలు, పేకాటలు, జూదములు, బొమ్మా బొరుసు , కోతాట లాంటి వాటిని నిర్వహించరాదని, సైబర్ నేరాలు/మోసాల గురించి ,ఇంటి నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ఆటోలు, బసెస్ లలో జరిగే బ్యాగ్ లిఫ్టింగ్ నేరముల గురించి మరియు హెల్మెట్ ధరించక పోవడం వలన జరిగే అనర్థాలు గురించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని వివరించి చెప్పడం సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు.

## కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద దివ్యంగులకు చేయూత నివ్వడం అభినందనీయం

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద దివ్యంగులకు చేయూత నివ్వడం అభినంద నీయం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జేగురుపాడు శ్రీరామదాసు పేపరు బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ నల్లమిల్లి లక్ష రూపాయల చెక్కును కలెక్టర్ కి అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి, ప్రతి ఒక్కరు తమ వంతుగా సామాజిక సేవా కార్యక్రమాలలో, వితరణ అందించే ప్రయత్నంలో స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. ఇప్పటికే జిల్లాలో సామాజిక బాధ్యత కార్యక్రమాల కింద మానవతా విలువలకు కట్టుబడి ముందుకు రావాలని విజ్ఞప్తి చెయ్యడం జరిగిందన్నారు.అదే క్రమంలో తూర్పు గోదావరి జిల్లాలో దివ్యాంగులకి చేయూత నిస్తున్న వివిధ సంస్థలకు, వసతి గృహాలలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా దుప్పట్లు, పరుపులు, తలగడలు, బెడ్ మ్యాట్స్ అందజేసేందుకు తమ వంతు సహాయంగా లక్ష రూపాయల చెక్కును చేసిన శ్రీనివాస్ ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామదాసు పేపరు బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ నల్లమిల్లి, జిల్లా ప్రణాళిక అధికారి ఎల్ అప్పల కొండ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**– ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమంలో సీఐ జి. శ్రీనివాస్**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మత్తు పదార్థాల వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం మరియు సరఫరాపై ఏదైనా సమాచారం తెలిస్తే తెలిస్తే స్థానిక పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఉప్పాడ సెంటర్లో గల ఆటో యూనియన్ డ్రైవర్లకు ఎగ్స్ వినియోగం మరియు సరఫరా, వాటి వలన కలిగే నష్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వాహనాల్లో ప్రయాణించే యువతకు ముఖ్యంగా కాలేజీ విద్యార్థులకు గాని మరి ఇతర వ్యక్తులైన మత్తు పదార్థాలు బానిసలు అయితే వాటి వల్ల కలిగే ఇబ్బందులను మరియు వాటి నుండి ఏ విధంగా దూరంగా ఉండాలి అనే విషయాలపై అవగాహ కల్పించారు. ప్రతి ఒక్కరూ.. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో... పిఠాపురం పట్టణ ఎస్ఐ వి. మణికుమార్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్

గండేపల్లి, మేజర్ న్యూస్ : జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామంలో బెతస్డ గాస్పెల్ ప్రార్థన మందిరం వారు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ జీవరత్నం గారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మంది చేసుకునే పండగ క్రిస్మస్ పండుగ అని, యేసు ప్రభు మనం అందరికీ ఆరురారోగ్యాలు , ఐశ్వర్యాలు కలుగజేయాలని కోరుతున్నాము అని జగ్గంపేట నియోజకవర్గం గ్రామ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూలంపంక సురేష్, దారబల్ల సద్గురుమూర్తి, పల్లా ప్రసాద్ జనసేన తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

**– అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం నిరసన**

**పెద్దాపురం, రూరల్, మేజర్న్యూస్ :** అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను తక్షణం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పెద్దాపురం మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ సెంటర్‌లో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సిపిఎం నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ దిశ, దశ నిర్దేశించడంలో ముఖ్య భూమిక పోషించారని, ప్రజలమైన మనం పరిపాలించుకునే విధంగా ప్రజాస్వామ్యయుతమైన రాజ్యాంగాన్ని నిర్మించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు, కూనిరెడ్డి అప్పన్న, సిరపురపు శ్రీనివాస్, దారపురెడ్డి కృష్ణ, ఆర్.వీర్రాజు, నరసింహమూర్తి, రాంబాబు, యాసలపు రమేష్, సిరపురపు మరిడయ్య, అరుణ్, గునూరి రమణ, వడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున డిసెంబర్ 31 వేడుకల్లో ప్రతి ఒక్కరూ పోలీస్ వారి నిబంధనలను పాటించాలి

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఎస్డిపిఓ కొవ్వూరు మరియు సి.ఐ నిడదవోలు ఉత్తర్వుల మేరకు డిసెంబర్ 31వ తేదీన నూతన సంవత్సరం వేడుకల సంబంధించి కొవ్వూరు సబ్–డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంది. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10.00 గంటల నుంచి ఉదయం 5.00 గంటల వరకు అన్ని ప్రధాన కూడళ్ళలో డ్రంక్ %డ%డ్రైవ్ మరియు వాహన తనిఖీలు చేయబడుతుందిసుమారు 6 స్పెషల్ టీమ్స్, మొబైల్ టీమ్స్ గా ఏర్పడి ప్రత్యేకంగా డ్రంక్ %డ%డ్రైవ్ తనిఖీలు స్పీడ్ లేసర్ గన్ ద్వారా వాహన తనిఖీలు చేయబడుతుంది. పరిక్షించు సమయం లో సీసీ కెమరాల ద్వారా బాడీ బార్న్ కెమెరాలు ద్వారా వీడియో రికార్డు చేయడం జరుగుతుందిమద్యం తాగి వాహనం నడపడం మోటర్ వాహనాల చట్టం 185 ప్రకారం నేరం. దానికి రూ.10 వేలు జరిమానా లేక 6 నెలల జైలు శిక్ష.డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు లేదా శాశ్వతంగా సస్పెండ్ చేయబడుతుంది. మద్యం షాపులు గవర్నమెంట్ అనుమతించిన సమయం వరకే తెరచి వుంచాలి.మైనర్లు వాహనాన్ని నడపకూడదు. వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు

తీసివేయకూడదు. అలా సైలెన్సర్లు తీసివేసిన వాహనాలను, వాహనాల యజమానులను, నడిపినా వారి పై చట్టపరమైన చర్యలు: తీసుకొనబడును.వాహనాలను అధిక వేగంతో, ప్రమాదకర డ్రైవింగ్ మరియు ప్రజా ప్రదేశాల్లో రేసింగ్ చేయడం కూడా మోటర్ వాహనాల చట్టం సెక్షన్ 183,184 ప్రకారం శిక్షార్హం.వేడుకల పేరుతో మహిళల పట్ల, ఇతర వాహనదారుల పట్ల అసభ్యకంగా, అమర్యాదగా ప్రవర్తించరాదు.కొందరు వ్యక్తులు శుభాకాంక్షలు చెప్పే నెపముతో ఈవ్ టీజింగ్, స్నాచింగ్ చేయుటకు అవకాశాలు ఉండవచ్చును, కనుక మహిళలు జాగ్రత్తగా వుండవలెను.

పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలి.ఎవరైనా నూతన సంవత్సర ఈవెంట్స్ కార్యక్రమములు నిర్వహించదలచుకుంటే ముందుగా డి.ఎస్.పి కొవ్వూరు వారి అనుమతి తీసుకొనవలెను. రోడ్లపైన ట్రాఫిక్ జామ్ చేసి, కేకులు కట్ చేయరాదు. అలా చేసిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. డీజే లకు ఎలాంటి పర్మిషన్స్ లేవు.రోడ్లపైన ఉన్న బారీకేడ్స్ గాని, డివైడర్స్ గాని, రోడ్లకు ఇరువైపున ఉన్న మొక్కలను గాని డామేజ్ చేసిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.రోడ్లపైన గాని, రోడ్ల జంక్షన్లలో గాని ఎలాంటి క్రాకర్స్ (టపాకాయలు) పేల్చరాదు.నూతన సంవత్సరం సందర్భంగా, పోలీసుశాఖ తరపున తల్లిదండ్రులకు విజ్ఞప్తి. తమ పిల్లలు ఎక్కడికి పోతున్నారు, ఏం చేస్తున్నారు అనే విషయాలపై తప్పనిసరిగా నిఘా పెట్టవలసినదిగా మనవి.

## పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఎస్‌పి శ్రీహరిరాజు

పెద్దాపురం, రూరల్, మేజర్న్యూస్ : పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లోని పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరిరాజు సోమవారం తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా కేసుల పురోగతిపై సమీక్షించి, రికార్డులు పరిశీలించి, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. దీనికి ముందుగా సిఐ టి.క్రాంతికుమార్, ఎస్సై వి.మౌనికలు డిఎస్‌పి శ్రీహరిరాజుకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నేడు లూథరన్ హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**– డివైఇఓ ఇ.ప్రభాకర శర్మ**

**పెద్దాపురం, రూరల్, మేజర్న్యూస్ :** పెద్దాపురం పట్టణ పరిధిలో స్థానిక లూథరన్ హైస్కూల్‌లో ఉదయం 9.30 గంటలకు మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించబడునని పెద్దాపురం డివైఇఓ ఈరంకి ప్రభాకర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకా యల చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), కూటమి నాయకులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## ఎక్సైజ్ దాడులలో 10 మద్యం సీసాలు స్వాధీనం

**పెద్దాపురం, రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని సోమవారం జగ్గంపేట మండలంలోని నీలాద్రిరావుపేట గ్రామంలో అక్రమ మద్యం సీసాలు అమ్ముతున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి, అతని వద్ద నుండి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై ప్రసాదరావు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 16 అర్జీలు

**పెద్దాపురం,మేజర్న్యూస్:** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 16 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆర్డీఓ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ మాధవ రావు, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, దయానందరాజు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ సన్నిధిలో డిఎస్‌పి సతీమణి ప్రత్యేక పూజలు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు సోమవారం పెద్దాపురం డిఎస్‌పి దంతులూరి శ్రీహరిరాజు శ్రీమతి శిరీష అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, పోలీస్ ఎఎస్సై వి.వి.రమణ, సిబ్బంది వెంకట రమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా జడ్జి

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా, పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న శ్రీ మరిడమ్మ అమ్మ వారి దేవస్థానం నకు సోమవారం రాత్రి 7–20 ని: లకు శ్రీ అమ్మ వారిని కాకినాడ జిల్లా జడ్జి నిఖిత దర్శించు కున్నారు. వీరికి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కె . విజయలక్ష్మి ఆధ్వర్యంలో వే ద పండితులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించి వేద ఆశీర్వచనాలు అందజేశారు., ఆసాదులు వేదపండితులు ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి ప్రసాదములు అందజేశారు.

## వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి నూతన కేలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఏడు వరాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అంటూ విలసిల్లిన వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నూతన సంవత్సర కేలండర్‌ను రావులపాలెంలోని క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవిష్కరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సత్యానందరావు మాట్లాడుతూ ఈ నూతన ఆంగ్ల సంవత్సరం మొదలుకొని స్వామివారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డెల్టా వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహరావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మాజీ డీసీఎంస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి, ఆత్రేయపురం మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాధం మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో టి సీతారామ మూర్తి లు కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి డివిజన్ మండల స్థాయి అధికారులు తో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హౌసింగ్, జాతీయ రహదారులు, సాక్షం అంగన్వాడీ కేంద్రాలు, ఎన్ పి సీ ఐ, ఎమ్ ఎస్ ఎమ్ ఈ సర్వే, జి ఎస్ డబ్ల్యూ ఎస్ – హౌస్ హోల్డ్ సర్వే, జే జే ఎమ్ , రెవెన్యు సదస్సులు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇళ్ళ నిర్మాణం కింద జిల్లాకి కేటాయించిన 4384 ఇళ్ళ నిర్మాణం పనుల్లో 3817 ఇళ్ళ నిర్మాణం పూర్తి చెయ్యడం జరిగిందని తెలిపారు. మిగిలిన 1232 ఇళ్లలో స్టేజ్ కన్వర్షన్ కింద 341 పురోగతి ఉన్నట్లు తెలిపారు. మండల పరిధిలో ఉన్న ప్రతి ఒక్క లే అవుట్ నీ ఎంపిడివో వ్యక్తి గతంగా సందర్శించి ఇళ్ళ నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. సచివాలయం సిబ్బంది నీ ఇందుకోసం మ్యాపింగ్ చేసి, లబ్దిదారుల ద్వారా నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏదైనా ఇబ్బంది ఉంటే తెలుసుకోవాలన్నారు. వీక్లీ టార్గెట్స్ మేరకు ప్రతి ఇంటి నిర్మాణం చేపట్టడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.శక్షం కింద అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. ఇంటి పన్నుల వసూళ్ల పరంగా 3,59,640 ఇళ్లకు గాను 3,59,542 ఇళ్ళ ఎసెస్మెంట్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా జిల్లా లో పన్నుల వసూళ్ల పరంగా 85.56 కోట్ల కు గాను రూ.84 కోట్ల 92 లక్షలు పూర్తి చెయ్యడం జరిగిందని, ఇంకా కోటి 64 లక్షలు రూపాయలు వసూళ్లు చెయ్యాల్సి ఉందన్నారు. ఎంపిడివో లు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రెవిన్యూ సదస్సు లలో అర్జీలను ఎప్పటికప్పుడు పీజీ ఆర్ ఎస్ నమోదు చేసి, ఎస్ వో పి మేరకు పరిష్కారం చేయాలన్నారు. ఎమ్ ఎస్ ఎమ్ ఈ కి చెందిన సర్వే వేగవంతం చేయాలని, వాటి వివరాలు అప్లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు. జాతీయ రహదారులు కి చెందిన 25 ప్రాజెక్ట్ లపై ప్రగతి పై సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు డిఆర్ఓ టి సీతారామ మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు

# పీజీఆర్ఎస్‌కు 286 అర్జీలు

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు తగిన పరిష్కారాలు అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణబీ కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కేవీ.రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం–286 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో పురస్కారించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, అర్జీదారునికి సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారం ప్రగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# సరైన వైద్యం అందక బిడ్డతో సహా గర్భిణీ మృతి

**– ఆసుపత్రి వద్ద మృతురాలి బంధువుల ఆందోళన**

**రంపచోడవరం,మేజర్న్యూస్ :** సకాలంలో సరైన వైద్య సేవలు అందకపోవడంతో నిండు గర్భిణీ బిడ్డతో సహా మృతి చెందడం పలువురిని కలిసివేసింది. రంపచోడవరం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఘటన జరగడంతో బంధువులు ఆందోళనకు దిగారు. రంపచోడవరం మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గిరిజన మహిళ తెల్లం లక్ష్మి నిండు గర్భిణీ కావడంతో కుటుంబ సభ్యులు రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వారం రోజుల క్రితం చేర్చడం జరిగింది. అయితే వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు 26వ తేదీన పురుడు వస్తుందని చెప్పడంతో ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు ఎదురు చూశారు. కాగా ఆదివారం అర్ధరాత్రి నొప్పులు రావడంతో వైద్యులు ఆసమయంలో అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది వైద్యం చేశారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించడంతో గర్భిణీ లక్ష్మి బిడ్డతో సహా ఆసుపత్రిలో మరణించడంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. వారి స్వగ్రామం కొయ్యలగూడెం నుండి సకాలంలో ఆసుపత్రికి తీసుకు వచ్చినప్పటికీ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా గర్భిణీ లక్ష్మి మృతి చెందడం జరిగిందని, దీనికి వైద్యులే కారణమని కుటుంబ సభ్యులు వాపోయారు. ఆదివారం వరకు బాగానే ఉన్న గిరిజన గర్భిణీ లక్ష్మి అర్ధరాత్రి సరైన వైద్యం అందుకే మరణించిందని కుటుంబ సభ్యులు విలపించారు. గిరిజన ప్రాంతంలో ఇటువంటి సంఘటనలు తరచూ జరగడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు ముఖ్యంగా గైనకాలజిస్ట్ లేకపోవడంతో అత్యవసర సమయంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు చంటి బిడ్డలు ఈ విధంగా మృత్యువాత పడుతున్నారని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని అనేక గ్రామాల్లో ఇటువంటి పరిస్థితులే నెలకొనడంవల్ల వైద్యసేవలు సకాలంలో అందక అనేకమంది గిరిజనులు మృత్యువాత పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ, వైద్య అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సిద్ధమవుతున్న నూతన సంవత్సర పూల బొకేలు

**కడియం,మేజర్న్యూస్ :**కడియం నుంచి రాష్ట్ర నలుమూలలకు నూతన సంవత్సరానికి శు భాకాంక్షలు తెలపడంలో పూల బొకేలు కీలకపాత్ర పోషిస్తాయి. పలు రకాల పువ్వులతో ఈ బొకేలు తయారు చేస్తుంటారు. అయితే పువ్వులకు ప్రసిద్ధి చెందిన తూర్పుగోదావరి జిల్లా కడియం మండల వ్యాప్తంగా తయారయ్యే ఈ బొకేలు రాష్ట్రం నలుమూలకు సరఫరా అవు తాయి.బుధవారం జరిగే ఈ నూతన సంవత్సర వేడుకలకు అవసరమైన బొకేలను సోమవారం నుంచి పెద్ద ఎత్తున తయారీ మొదలుపెట్టారు. కడియపులంక కేంద్రంగా తయారయ్యే ఈ బొకేలకు ఎక్కడలేని డిమాండ్ ఉంటుంది.కడియపులంకతో పాటు బుర్రిలంక, కడియం, కడియపుసావరం తదితర గ్రామాల్లో ఈ బొకేల తయారీ చేపడుతున్నారు. బొకే నుంచి ఆర్డర్ పై పదివేల రూపాయల విలువైన బొక్కలను కూడా ఇక్కడ తయారు చేస్తున్నారు.బెంగుళూరు, ఊటీ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పూలను దిగుమతి చేసుకొని బొకేలు తయారు చేస్తున్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కృష్ణా జిల్లాలతోపాటు ఉభయగోదావరి జిల్లాలకు ఇక్కడ బొకేలు పెద్ద మొత్తంలో తీసుకెళ్లి రిటైల్ గా అమ్మకాలు సాగిస్తుంటారు.ఈ బొకేల తయారీలో ఇతర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకున్న జర్బరా, ఆర్కెడ్,స్నోన్ బాల్,గ్లాడ్,తార్నుషన్,రిషాంత్,డచ్చీ రోజెస్ వంటి ఖరీదైన పూలను వినియోగిస్తారు.

## సామర్లకోట -కాకినాడ రహదారి బాగు చేయకుంటే ఆమరణ దీక్షకు సిద్ధం

**– కలెక్టర్‌కు కాపవరపు కుమార్ వినతి**

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట – కాకినాడ ప్రధాన రహదారిని బాగు చేయకుంటే ఆమరణ దీక్షకు పూనుకో నున్నట్టు ఏఐఎండిఎస్ జాతీయ అధ్యక్షులు కాపవరపు కుమార్ హెచ్చరించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ లో కుమార్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సామర్లకోట – మీదుగా మాధవపట్నం నుంచి కాకినాడ వెళ్లే రోడ్డును బాగు చేయాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని కుమార్ కోరారు. ఈ రోడ్డు అత్యంత ప్రాముఖ్యతగా ఉన్నందున ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా చాలామంది బడుగు బలహీన వర్గాల ప్రజలు ఈ రోడ్డుపై ప్రయాణం చేసి ప్రాణాలను కోల్పోతున్నారని, రాత్రి ప్రయాణం చేయాలంటే ప్రాణాలను గుప్పెట్లో పట్టుకొని ప్రయాణం చేయవలసి వస్తుందన్నారు. ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రభుత్వం గుంతలు పూర్తిచేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకుంటే ఈ సిఫార్సులను కూడా కాకినాడ రోడ్డు విషయంలో నిర్లక్ష్యం చేస్తూ స్థానిక అధికారులు నీమ్మకు నీరెక్కినట్లు వ్యవహరించడం చాలా దారుణమన్నారు. వెంటనే ఈ రోడ్డును నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని, దానికి గానూ వెంటనే రోడ్డును బాగు చేయాలని ప్రయాణికులు ప్రాణాలను కాపాడాలని, లేకుంటే ఈ విషయంలో అమర నిరాహారదీక్షకు వెనకాడే ప్రసక్తి లేదని కుమార్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడబాల వీరభద్రరావు, ఆర్కే, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఎన్‌జిజిఓ క్యాలెండర్ ఆవిష్కరణ

**– పాల్గొన్న ఆర్డీఓ శ్రీరమణి**

**పెద్దాపురం,రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాల యంలో సోమవారం ఆర్డీఓ కె.శ్రీరమణి చేతుల మీదుగా ఎపి ఎన్‌జిజిఓ పెద్దాపురం యూనిట్ 2025 నూతన సంవత్సర క్యాలెం డర్‌ను ఆర్డీఓ శ్రీరమణి ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో తాలూకా యూనిట్ అధ్యక్షులు సిహెచ్.వి.వి.సత్యనారాయణ, కార్యదర్శి డి.ప్రమోద్, ఉపాధ్యక్షులు సాయిబాబు, కోశాధికారి పి.వి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సిహెచ్.ఉమాదేవి, జీవన్ కుమార్, ఎండి.రియాజుద్దీన్, ఎస్‌కె.వహీదాబాను, సంయుక్త కార్యదర్శి పి.విశాలాక్షి, బి.శ్రీవల్లి, జి.వీరబాబు, డి.వి.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై 15 వినతులు

**సామర్లకోట, మేజర్న్యూస్ :** సామర్లకోట ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతు సమస్యపై 15 వినతులు వచ్చాయి. సామర్లకోట, భీమవరం రెవెన్యూ గ్రామాలకు సంభందించి రైతుల భూములకు సంభందించి తహసీల్దార్ కె చంద్ర శేఖర రెడ్డి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరగగా రైతులు వారి ఇబ్బందులను వివరించి అధికారుల సలహాలను పొందారు. కాగా సదస్సులో ఎఫ్ లైన్ సర్వేకు2, పట్టాదారు పాసుపుస్తకం కోసం 5, ఆధార్ సీడింగ్ కోసం 1, నిషేధిత ఆస్తుల నుండి తొలగింపు కోసం 7, వెరసి మొత్తం 15 వినతులు నమోదైనట్టు తహసీల్దార్ చెప్పారు. ఈ సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్లు, విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.